సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
గురువారం,12 డిసెంబర్ 2024 8 పేజీలు

### జేసీని మర్యాదపూర్వకంగా కలిసిన
## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గోపి మూర్తి



భీమవరం,మేజర్‌న్యూస్: తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికలలో నూతనంగా ఎంపికైన ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి భీమవరం కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ చాంబర్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంలో ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి ఉపాధ్యాయులకు సంబంధించి పలు విషయాలను జిల్లా జిల్లా జాయింట్ కలెక్టర్ వద్ద ప్రస్తావించడం జరిగింది.

### జిల్లా కలెక్టర్ల సదస్సులో
## వెట్రి సెల్వి, నాగరాణి



అమరావతి,మేజర్‌న్యూస్ : ఈ నెల 11,12 తేదీలలో రెండు రోజులు పాటు వెలగపూడి రాష్ట్ర సచివాలయం 5వ బ్లాక్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడున అధ్యక్షతన కలెక్టర్ల కాన్ఫరెన్స్ బుధవారం తొలిరోజు ముగిసింది. ఈసమావేశంలో రాష్ట్ర సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారధి, ఏలూరు జిల్లాకలెక్టర్ కె.వెట్రి సెల్వి, పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు.

ఈసదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదుల పరిష్కారంలో అనుసరించాల్సిన విధి విధానాలపై రాష్ట్రంలోని 26 జిల్లాల కలెక్టర్లకు స్పష్టమైన దిశా నిర్దేశం చేశారు. అలాగే రాష్ట్రంలోని పలు అంశాలపై జిల్లా కలెక్టర్లతో చర్చించారు.

### మానవత్వంతో వైద్య
## సేవలందిస్తున్న చంద్రబాబు

- సీఎం ఆర్ఎఫ్ రూ.8.20 లక్షల చెక్కులు మంత్రి రామానాయుడు అందజేత

పాలకొల్లు,మేజర్‌న్యూస్: జగన్ ప్రభుత్వ ఐదేళ్లలో కక్షలు, వేధింపులు, కేసులతో పేద వర్గాలకు వైద్యం ను దూరం చేస్తే నేడు చంద్రబాబు మానవత్వంతో వైద్య సాయం అందిస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లులో ఆయన కార్యాలయంలో పాలకొల్లు నియోజకవర్గం చెందిన 16మందిపేద మధ్య తరగతి వర్గాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.8.20 లక్షల చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామా నాయుడు మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి వారం పాలకొల్లు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధిగా లక్షలాది రూపాయలు తీసుకువచ్చానని గత జగన్ ప్రభుత్వంలో ఒక్క రూపాయి కూడా అందజేసిన పాపాన పోలేదన్నారు. పేద మధ్యతరగతి వర్గాలు వైద్యానికి ఖర్చుపెట్టిన సొమ్మును తిరిగి



ఇప్పించాలనే ఉద్దేశంతోనే తానే మెడికల్ ఫైల్‌ను స్వయంగా పట్టుకెళ్లి మంజు చేయిస్తున్నానన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో నాయకులు పేదల నుంచి తీసుకున్న మెడికల్ ఫైళ్లను ఎక్కడ పడేసారో వారికే తెలియదు అన్నారు. చంద్రబాబు పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో రైతులు ధాన్యం అమ్ముకునేందుకు అనేక అవస్థలకు గురయ్యారన్నారు.

- తరువాయి 2లో..

### సాగు నీటి సంఘాల ఎన్నికలకు
## గెజిట్ నోటిఫికేషన్

- ఏలూరు జిల్లాలో 354 నీటి సంఘాలు



ఏలూరు,మేజర్‌న్యూస్ : సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు గెజిట్ నోటిఫికేషన్ ఏలూరు గెజిట్ నెం.62,11వ తేది బుధవారం జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి విడుదల చేశారు. ఈ సాగునీటి సంఘాలకు ఎన్నికలనిర్వహణ ఏపిఎఫ్ఎంఐఎస్ యాక్ట్ 1997 ప్రకారం ఏలూరు జిల్లా నందు 354 నీటి వినియోగ దారుల సంఘాలు ఉన్నాయని, వీటిలో 23 గోదావరి పడమర కాలువ నీటి సంఘాలు, 54 కృష్ణా తూర్పు నీటి కాలువ సంఘాలు,15 నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ఎడమ కాలువ నీటి సంఘాలు, తమ్మిలేరు మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు

- తరువాయి 2లో..

### కలక్టరేట్ వద్ద ఆందోళన చేసిన
## శ్రీపర్రు, కోమటిలంక గ్రామస్తులు

- మద్దతుగా నిలిచిన రూరల్ టీడీపీ నేతలు





ఏలూరు,మేజర్‌న్యూస్ : పెదవేగి మండలం కొండలరావు పాలెం నుంచి శ్రీపర్రు, కోమటిలంక గ్రామస్తులు ఆందోళన ఏలూరు చేరుకుంది. అక్కడ సమాధానం చెప్పేవారు లేకపోవడంతో కనీసం ఇక్కడైనా న్యాయం జరుగుతుందని అక్కడ దీక్ష విరమించి స్థానిక కలక్టరేట్ వద్ద బుధవారం ఉదయం శ్రీపర్రు, కోమటిలంక గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. వీరి ధర్నా కు ఏలూరు రూరల్ టీడీపీ నేతలు మద్దతుగా నిలిచారు. ఏలూరు రూరల్ మండలంలోని శ్రీపర్రు, కోమటిలంక గ్రామస్తులు గత ఐదేళ్ళ కాలంలో చేపల చెరువులకు సంబంధించిన లీజు డబ్బులు ఇవ్వాలంటూ శ్రీపర్రు గ్రామస్తులు గత కొన్ని రోజుల నుంచి పెదవేగి మండలం కొండల రావు పాలెంలోని మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి ఇంటి ముందు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. శ్రీపర్రు, కోమటిలంక గ్రామాలకు చెందిన తాము తవ్వుకున్న చెరువులను ఎమ్మెల్యేగా అధికారంలో ఉన్నప్పుడు అక్రమంగా తీసుకున్న చేపల చెరువుల లీజు డబ్బులు రూ. 5.5 కోట్లు ఇవ్వాలంటూ నినాదాలు చేశారు. తమకు ఇవ్వవలసిన లీజు మొత్తాన్ని ఇది వరకే ఇచ్చేశామని మాజీ ఎమ్మెల్యే అబద్ధాలు చెబుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సైదు సత్యనారాయణ,నేతల రవి, నాగరాజు గ్రామస్తులు పాల్గొన్నారు.



### 13న స్వర్ణాంధ్ర @2047
### విజన్ డాక్యుమెంట్
## ఆవిష్కరణ

- ప్రజలు పెద్ద ఎత్తున

భాగస్వామ్యులు కావాలి : జిల్లా కలెక్టర్

భీమవరం,మేజర్‌న్యూస్ : విజయవాడలో నిర్వహించు స్వర్ణాంధ్ర @ 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కు జిల్లా నుండి వివిధ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యులు కావాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు. ఈనెల 13వ తేదీ శుక్రవారం విజయవాడ ఇందిరా గాంధీ

- తరువాయి 2లో..

### ఏపీలో గడిచిన ఐదేళ్లలో 8,30,986 మంది
## రైతులకు శిక్షణ

- 2వేల నూతన వంగడాల ఆవిష్కరణ.
- కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ
- సహాయ మంత్రుల వెల్లడి..



మిగతా 2 లో..

# ఏపీలో గడిచిన ఐదేళ్లలో
# 8,30,986 మంది రైతులకు శిక్షణ

**- 2వేల నూతన వంగడాల ఆవిష్కరణ..**
**కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రుల వెల్లడి..**

**దిల్లీ/ఏలూరు,సూర్యబ్యూరో:** గత ఐదేళ్లలో 8,30,986 మంది ఏపీకి చెందిన రైతులకు శిక్షణఇచ్చామని,2వేల నూతన వంగడాలను ఆవిష్కరించామని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రులు భగీరత్ చౌదరి, రామ్ నాథ్ ఠాగూర్ ప్రకటించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో బుధవారం అడిగిన ప్రశ్నలకు మంత్రులు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు.ఐదేళ్లలో దేశంలోని రైతులకు నైపుణ్యాలు మెరుగు పరచడానికి అమలు చేస్తున్న పథకాలు, రైతులు, ముఖ్యంగా మహిళలు, యువతకు శిక్షణ ఇచ్చేందుకు ఎంత మొత్తం నిధులు ఖర్చు చేశారని పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి రామ్ నాథ్ ఠాగూర్ బదులిస్తూ అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ కేంద్ర ప్రాయోజిత పథకాన్ని వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా అమలు చేస్తుందని, అత్యాధునిక సాంకేతికత పట్ల అవగాహన కల్పించడానికి ఏపీలో మొత్తం 26 జిల్లాలతో సహా దేశంలోని 28 రాష్ట్రాలు, ఐదు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 739 జిల్లాల్లో అమలు చేస్తున్నట్లు తెలిపారు.

గత ఐదేళ్లలో ఆత్మ పథకం ద్వారా 5,74,817 మంది రైతులకు శిక్షణ నిమిత్తం రూ.41.61 కోట్లు ఖర్చు చేశామని, కిసాన్ వికాస్ కేంద్రాల ద్వారా 2,35,514 ముందు రైతులకు శిక్షణ ఇచ్చేందుకు రూ.701.82 కోట్లు ఖర్చు చేశామని, స్కిల్ ట్రైనింగ్ ఆఫ్ రూరల్ యూత్ పథకం ద్వారా 2,317 మందికి, ఎస్ఎమ్ఏఎం పథకం ద్వారా 11,043 మంది, ఆర్కేవివై పథకం ద్వారా 165 మంది, స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా 686 మంది, పిఎంకేవివై ద్వారా 4,517 మందికి, కృషి శక్తి పథకం ద్వారా 1927 మంది చొప్పున ఏపీలో మొత్తం 8,30,986 మంది రైతులు శిక్షణ పొందారని, ఎన్ఆర్ఎల్ఎం పథకం ద్వారా 97 డ్రోన్లు అందజేసినట్లు మంత్రి తెలిపారు.భారత వ్యవసాయ పరిశోధన మండలి ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా స్వయం ఉపాధిని ప్రోత్సహించడానికి ఏడు రోజుల స్వల్పకాలిక నైపుణ్య శిక్షణ అమలు చేస్తుందని, 2014-15లో "వ్యవసాయ యాంత్రీకరణపై ఉప మిషన్" పేరిట రూపొందించిన ప్రత్యేక పథకం ద్వారా దేశంలోని నాలుగు ఫార్మ్ మెషినరీ ట్రైనింగ్, టెస్టింగ్, ఇన్స్టిట్యూట్స్ నైపుణ్యాభివృద్ధిని పెంపొందిస్తున్నాయని, వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధికి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన అమలు చేస్తున్నట్లు మంత్రి బదులిచ్చారు.నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన కింద వ్యవసాయం, అనుబంధ రంగాల కింద మహిళలు,యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తోందని, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ కింద డ్రోన్ అప్లికేషన్‌లపై స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు శిక్షణ ఇస్తున్నామని మంత్రి సమాధానం ఇచ్చారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకునే నూతన వంగడాల అభివృద్ధికి పరిశోధనలు చేస్తుంటే గత ఐదేళ్లలో ప్రధాన పంటలకు సంబంధించి ఎలాంటి వంగడాలు ఉత్పత్తి చేస్తారని, పరిశోధనల నిమిత్తం మొత్తం ఎన్ని నిధులు కేటాయించారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన మరో ప్రశ్నకు కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమం మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి భగీరత్ చౌదరి బదులిచ్చారు.

## విద్యావేత్త ఆదినారాయణకు ప్రముఖుల నివాళులు

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** నెహ్రూ విద్యాసంస్థలు మరియు ఎంఎస్ఎన్ విద్యాసంస్థల వ్యవస్థాపక ఛైర్మన్, రాష్ట్ర లీగల్ అడ్వయిజర్ మతుకుమిల్లి శ్రీవిజయ్ తండ్రి మతుకుమిల్లి ఆదినారాయణ మృతి ప్రైవేట్ విద్యాసంస్థలకు తీరని లోటని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, ఉభయగోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక అశోక్‌నగర్‌లో నిర్వహించిన సంతాప సభలో వారు పాల్గొని మాట్లాడారు. కార్పొరేట్ ప్రమాణాలకు ధీటుగా అన్ని వర్గాల ప్రజలకు ఉత్తమ విద్యాబోధన అందించిన ఘనత ఆదినారాయణకు దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రైవేట్ విద్యాసంస్థల అసోసియేషన్ అధ్యక్షునిగా ఉంటూ ఎయిడెడ్ పాఠశాలల బలోపేతానికి, మేనేజ్‌మెంట్, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు నిర్విరామంగా కృషి చేశారన్నారు. ఆదినారాయణకు ముగ్గురు కుమారులు ఉన్నారు.ఆదినారాయణ వేలాది మంది విద్యార్థులకు విద్యా ప్రధాత, వందలాది మంది ఉపాధ్యాయులకు జీవనాభ్యుదయ ప్రధాత అని, నేటి తరానికి, విద్యా రంగానికి స్ఫూర్తి ప్రధాతగా నిలుస్తారన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సంగిశెట్టి అశోక్, టిడిపి నాయకులు మల్లిపూడి వీరు, రాయుడు నాగేశ్వరరావు, అమన్‌జైన్, వైసిపి నాయకులు జెడి.పవన్, సుంకర విద్యాసాగర్, యునైటెడ్ ప్రైవేట్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, ఆదర్శ కళాశాలల ఛైర్మన్ పి.కనకరాజు, సామా ఈశ్వరరావు, సుజ్ఞాన్, నారాయణ, సురేష్, ప్రకాష్, బేగ్, ఇదయతుల్లా, ఆదినారాయణ కుమారులు శ్రీసత్యనారాయణ, శ్రీవిజయ్, శ్రీకృష్ణ, కుటుంబ సభ్యులు, ప్రైవేట్ విద్యాసంస్థల కరస్పాండెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు నిత్యావసర వస్తువుల పంపిణీ

రంపచోడవరం, మేజర్ న్యూస్ : రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో పేద ప్రజలకు నిత్యావసర వస్తువులు పిజెఎస్ పాల్ ఫౌండేషన్ నిర్వాహకులు బుధవారం పంపిణీ చేశారు. రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలోని పలు గ్రామాల్లో పిజెఎస్ పాల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, అంతర్జాతీయ సువార్తీకులు డాక్టర్ పిజె స్టీఫెన్ పాల్ ఆధ్వర్యంలో ఈ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ హాస్పిటల్, ఎస్టీ బాలురు హాస్టల్ లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా ప్రభుత్వ హాస్పిటల్ ఆవరణలోని ఎంసిహెచ్ భవనానికి రూ.15లక్షలు విలువైన ఆసుపత్రి సామగ్రి సూపరింటెం డెంట్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు, నిరుపేదలకు నిత్యావసర సరుకులు, పండ్లు పంపిణీ చేశారు. అంతే కాకుండా ఎస్టీ బాలురు హాస్టల్‌కు రూ.7 లక్షలు విలువైన సామాగ్రిని అందజేశారు.

## కోతులుగుట్ట క్రాస్‌రోడ్డు వద్ద 1000 కేజీల గంజాయి పట్టివేత

**కూనవరం, మేజర్‌న్యూస్ :** కోతులు గుట్ట క్రాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా డబ్ల్యుబి57డి7843 నెంబరు గల లారీలో గంజాయి అక్రమ రవాణా చేస్తుండగా కూనవరం ఎస్సై లతా శ్రీ తమ సిబ్బందితో కలిసి బుధవారం ఉదయం 11 గంటలకు లారీని స్వాధీనం చేసుకొని కూనవరం పోలీస్ స్టేషన్ కు తరలించారు. వివరాలలోకి వెళితే పశ్చిమ బెంగాల్ రాష్ట్రం నుండి బియ్యం రవాణా చేస్తూ తిరుగు ప్రయాణంలో కాకినాడ నుండి ఒరిస్సా రాష్ట్రంలోని కలిమిల చేరుకొని సమాల్ దేవ్ అనే వ్యక్తి ద్వారా గంజాయి కొనుగోలు చేసుకుని లారీలో లోడ్ చేసుకొని కూనవరం వైపుగా భద్రాచలం వెళుతుండగా మధ్యలో కోతులు గుట్ట క్రాస్ రోడ్డు వద్ద లారీని పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది ఈ కేసులో హర్యానా పశ్చిమ బెంగాల్ ఉత్తర ప్రదేశ్ ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు భాగస్వాములుగా ఉన్నారు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన శ్యామ్ దే పశ్చిమ బెంగాల్ కు చెందిన మసుధల్ ఇస్లాం హసేన్ హర్యానాకు చెందిన కుమార్ దినేష్ కలకత్తా కు చెందిన షేక్ ఆక్టర్ షేక్ సహలాం పాల్గొన్నారు అని ఎటపాక సీఐ కన్నపరాజు కూనవరం ఎస్సై లతా శ్రీ తెలిపారు.

## జర్నలిస్టులపై సినీ నటుడు మోహన్‌బాబు దాడిని ఖండించిన అంబాజీపేట జర్నలిస్టులు

**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** సినీ నటుడు మోహన్ బాబు ఇంట్లో ఏర్పడ్డ వివాదాలకు సంబంధించి కవరేజ్‌కి వెళ్ళిన మీడియా మిత్రులపై మోహన్‌బాబు దాడి హేయమైన చర్యగా దిఅంబాజీపేట జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు అభివర్ణించారు.అంబాజీపేట పాత్రికేయ సోదరులంతా కలిసికట్టుగా వెళ్లి పురవీధులలో ప్రదర్శన నిర్మించారు. సమాజం కోసం సమాజ శ్రేయస్సు కోసం బాధ్యతగా పనిచేస్తున్న మీడియాపై నటుడు మోహన్‌బాబు దుర్భాషలాడుతూ... మైకు లాక్కుని వీడియో జర్నలిస్టుపై దాడి చేయడం దారుణం అన్నారు.

ది అంబాజీపేట జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు పళ్ళ సూర్య ప్రకాశరావు, మాజీ అధ్యక్షులు మద్దింశెట్టి శ్రీనివాస్, మట్టపర్తి శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో స్థానిక పాత్రికేయులు అంబాజీపేట చౌరస్తా నుంచి పోలీస్ స్టేషన్ వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఎస్సై కే.చిరంజీవికి తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఇక్కడ నుండి తిరిగి ప్రదర్శనగా బయలుదేరి తాసి ల్దార్ జె.వెంకటేశ్వరికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమ ంలోది జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు సీ.ఎన్.మూర్తి, మాలే వెంకట దుర్గాప్రసాద్, కోన సత్తిబాబు, గుత్తుల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వంతో వైద్య సేవలందిస్తున్న చంద్రబాబు

మొదటిపేజి తరువాయి

అకాలవర్షాలకు తడిసిన ధాన్యంను కొనుగోలు చేసి రైతులను చంద్రబాబు అన్ని విధాల ఆదుకుంటున్నారు. తొలిసారి కౌలు రైతులకు ఈక్రాప్ నమోదు సౌకర్యం కల్పించిందన్నారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, టీడీపీ నాయకులు జీవి, గొట్టుముక్కల గాంధీ భగవాన్‌రాజు,కోడి విజయ భాస్కర్, పెచ్చెట్టి పెద్దిరాజు, బోనం నాని, ఉన్నమట్ల కబర్ధి, జక్కంపూడి కుమార్, కొల్లి కొండ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సాగు నీటి సంఘాల ఎన్నికలకు గెజిట్ నోటిఫికేషన్

మొదటిపేజి తరువాయి

సంబంధించి 6నీటి సంఘాలు, కరాటం కృష్ణమూర్తి ఎర్రకాలువ మీడియం ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సంబంధించి 5నీటి సంఘాలు, మైనర్ ఇరిగేషన్ చెరువులుకు సంబంధించి 251 నీటి సంఘాలు ఉన్నాయని తెలిపారు.

## 13న స్వర్ణాంధ్ర @2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ

మొదటిపేజి తరువాయి

స్టేడియంలో స్వర్ణాంధ్ర @2047 విజన్ డాక్యుమెంట్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం 13వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం సమయానికి ముగుస్తుందన్నారు. మధ్యాహ్నం12గంటల సమయంలో ముఖ్యమంత్రి విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరిస్తారన్నారు.ఈకార్యక్రమంలో ఎగ్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాలు, డ్రోన్‌షో, ప్రముఖుల ప్రసంగాలు ఉంటాయన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా నుండి వివిధ వర్గాల ప్రజలను ఈకార్యక్రమంలోభాగస్వామ్యులను చేసి,విజయవంతం చేసేందుకు ఇప్పటికే ఎస్.ఓ.పి.ని, చెక్ లిస్టును రూపొందించి అందరికీ కమ్యునికేట్ చేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమానికి ఆయా వర్గాలను మన జిల్లా నుండి 13వ తేదీ ఉదయానికి విజయవాడ తీసుకు వెళ్లడానికి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో నరసాపురం ఆర్డీవోను నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని తెలిపారు. వారి రాకపోకలకు తగిన రవాణా సౌకర్యాలతో పాటు తగిన వసతి, భోజన సౌకర్యాలు ఏర్పాట్లకు సూచనలిస్తూ ఇప్పటికే జిల్లా స్థాయిఅధికారులు పలుఆదేశాలుజారీ చేయడం జరిగిందన్నారు.

## మున్సిపల్ స్థలం శుభ్రం చేయించిన కమిషనర్



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని 18వ వార్డు బాలచంద్ర మౌలేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఎన్నో ఏళ్ళుగా మున్సిపల్ స్థలంలో పిచ్చి మొక్కలు, చెత్తాచెదరాలతో నిండి ఉండేది.దీనితో ఆప్రాంతవాసులు దోమలు, పాములతో ఇబ్బందులు పడేవారు.ఈ ప్రాంత వాసులు విషయం మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై స్పందించిన కమిషనర్ ఆ స్థలంలో పిచ్చి మొక్కలు,డొంకలు పూర్తిగా తొలగించి శుభ్ర పరిచారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో సానిటరి ఇంస్పెక్టర్ వేంద్ర ప్రసాద్ పాత్రుడు సానిటరి మేస్త్రి కిషోర్ సచివాలయ సిబంది పాల్గొన్నారు.

# బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన





ఏలూరు,మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై బుధవారం జిల్లాలో ఏలూరు ,నూజివీడు ,జంగారెడ్డిగూడెం ,పోలవరం సబ్ డివిజన్లో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అభయ రక్షక మహిళా రక్షక దళ సభ్యులు మహిళలపై ఎటువంటి అఘాయిత్యాలు జరగకుండా గస్తీని నిర్వహించారు. అన్ని పోలీస్ స్టేషన్ అభయ మహిళా రక్షక దళ సభ్యులు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో స్కూళ్లు ,కాలేజీలు ,బస్టాండ్లు తదితర ప్రదేశాలలో మహిళలపై ఆకతాయిలు వేధింపులకు పాల్పడకుండా అభయ రక్షక మహిళ సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు. మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన అభయ రక్షక మహిళ దళ సభ్యులు మహిళలకుగాని ఎవరికి అయినా అత్య వసరమైనటువంటి పరిస్థితుల్లో వెను వెంటనే పోలీసువారి సహాయం పొందాలంటే డయల్ 112 ఫోన్ చేసిన పది నిమిషాల వ్యవధిలో బాధితులకు రక్షణ కల్పించేలాగా జిల్లా ఎస్పీ ఏర్పాటు చేసిన అభయ రక్షక మహిళా సిబ్బంది బాధితులకు సత్వర రక్షణను కలగ చేస్తారని మహిళా సిబ్బంది ప్రజలకు మహిళలకు విద్యార్థినిలకు భరోసా కల్పించారు స్కూళ్ల ,వద్ద సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో ఉంటున్నటువంటి బాలికలకు గుడ్‌టచ్ బ్యాడ్ టచ్ లను గురించి విద్యార్థినులకు అభయ టీం సభ్యులు తెలియచేస్తూ మీ చుట్టు పక్కల ఏదైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని అనుమానం కలిగిన వెంటనే మీరుగానీ మీ పెద్దలతోగాని డయల్ 112కుగాని ఏలూరు జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన వాట్సాప్ నెంబర్ 9550351100 సమాచారాన్ని అందించిన ఎడల అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పట్ల చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారు అని అవగాహనను అభయ టీం సభ్యులు విద్యార్థులకు తెలియచేశారు.

# సర్పంచులు,కార్యదర్శులకు శిక్షణా తరగతులు



నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సర్పంచులు, కార్యద ర్శులు, మండల స్థాయి అధి కారులు, సచివాలయ సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహిం చను న్నట్లు ఎంపీడీవో జీవీఎస్ రామకృష్ణంరాజు తెలిపారు. స్థానికత, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై తరగతులు నిర్వహి ంచనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 12 నుండి 20వతేదీలోపు రెండువిడతలుగా తరగతులు నిర్వహి స్తామని,ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం ఐదు గం టల వరకు కొనసాగుతాయని ఎంపీడీవో తెలిపారు. తరగతులకు నిర్దేశించిన వారు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

## నేడు,రేపు సర్పంచ్‌లు,కార్యాదర్శులకు శిక్షణ

భీమడోలు,మేజర్‌న్యూస్ : భీమడోలు మండల పరిషత్ సమావేశ మందిరం వేదికగా గ్రామపంచాయతీ సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు గ్రామస్థాయిలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (ఎల్.ఎస్.డి.సి) . శిక్షణా కార్యక్రమం రెండు విడతలుగా నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి తెలిపారు. కార్యక్రమాలకు మండల స్థాయి అధికారులు హాజరవుతారన్నారు. ఈనెల 12 ,13వ తేదీల్లో నిర్వహించే శిక్షణా తరగతులకు కోర్సు డైరెక్టర్, రిసోర్స్ పర్సన్ గా మండల పరిషత్ అభివృద్ధి అధికారి వ్యవహరిస్తారన్నారు.. దీనికి ఆగడాల లంక, చెట్టున్న పాదు, కోరుకొల్లు, లక్ష్మీపురం, గుండుగొలను ఒకటి రెండు మూడు సచివాలయాల కార్యదర్శులు సూరప్ప గూడెం, అంబరుపేట, కురెళ్ళగూడెం గ్రామాలకు చెందిన బాధ్యు లు హాజరు కావాల్సి ఉందన్నారు. ఇదేవిధంగా రెండవ విడతగా ఇదే వేదికపై ఈనెల 17,18 తేదీల్లో నిర్వహించే తరగతులకు కోర్సు డైరెక్టర్‌గా పంచాయతీ విస్తరణ అధికారి ఎ.సుందరి వ్యవహరిస్తారన్నారు. తరగతులకు పూళ్ళ, భీమడోలు గ్రామపం చాయతీలకు చెందిన ఒకటి, రెండు, మూడు గ్రామ సచివా లయాల బాధ్యులు. దుద్దేపూడి, కోడూరుపాడు, పొలసానిపల్లి గ్రామాలకు చెందిన బాధ్యులు హాజరవుతారన్నారు.

## 'సూర్య' కథనానికి స్పందన

## - డిప్యూటేషన్ పై ఉపాధ్యాయుల నియామకం

జీలుగుమిల్లి, మేజర్ న్యూస్: "గురుకులాల్లో ఉపాధ్యాయులు లేరా" అనే శీర్షిక సూర్య దినపత్రికలో ప్రచురతమైన కథనానికి స్పందించిన ఐటీడీఏ అధికారులు గురుకుల పాఠశాలలకు ఉపాధ్యాయులను డిప్యుటేషన్ పై నియమించారు. బర్రింకలపాడు గురుకుల పాఠశాలలో కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు సమ్మెలో ఉండడంతో వారి స్థానంలో గిరిజన ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులను సబ్జెక్టుకు ఒక్కరు చొప్పున ఏడుగురు ఉపాధ్యాయులను నియమించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ స్వామి తెలిపారు. సూర్య దినపత్రికలో కథనాన్ని ప్రచురించి ఉపాధ్యాయులను నియమించటానికి కృషిచేసిన పాత్రికేయులకు సూర్య దినపత్రిక యాజమాన్యానికి విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## 13న పెదవేగి సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పెదవేగి,మేజర్ న్యూస్ : పెదవేగి మండలం, పెదవేగి సెక్షన్ పరిధిలో గల కవ్వగుంట సబ్ స్టేషన్ మరమత్తులు , అభిరుద్ది మరియు చెట్లు కొమ్మలు పనులు నిమిత్తము 13 వ తేదీన అనగా శుక్ర వారము ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడునని తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.దీనికారణంగా కవ్వగుంట సబ్ స్టేషన్ పరిధిలో గల జగన్నాధపురం ,గార్లమడుగు, కవ్వగుంట ,సూర్యారావుపేట పరిసర గ్రామాలకు 13వ తేదీన అనగా శుక్రవారము ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సం ఫరా నిలిపివేయబడును. కనుక రైతులు వినియోగదారులు గమనించి సహకరించ వలసినదిగా అంబేద్కర్ కోరారు.

## పూళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్‌సిసికి అనుమతి



భీమడోలు,మేజర్ న్యూస్ : పూళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానమంత్రి శ్రీ పాఠశాలగా. ఎంపికైన నేపథ్యంలో ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి. పాఠశాల స్థాయిలో నేషనల్ క్యాడెట్ కోర్(ఎన్సిసి) ప్రథమ సంవత్సరం. నిర్వహణకు అనుమతి లభించిందని ప్రధానోపాధ్యాయులు భువనేశ్వరరావు తెలిపారు. దీనిలో భాగంగా బుధవారం ఆర్మీ వింగ్‌లో ప్రవేశానికి. అర్హత పోటీలు నిర్వహించినట్లు చెప్పారు

క్యాడెట్ల ఎంపికను ఎన్సిసి విభాగం కమాండెంట్ అధికారి కర్నల్ అమిత్ పాండే, ఎన్సిసి ఆఫీసర్ నాయక్ సుబేదార్ వినోద్ కుమార్, హవల్దార్ దర్శన్ నాగ్ వంశీ చేపట్టారన్నారు. ఈ సందర్భంగా 14 మంది బాలురు,19 మంది బాలికలు క్యాడెట్లు.గా అర్హత సాధించారన్నారు కార్యక్రమంలో పాఠశాల ఎన్సిసి విభాగం ఎఎన్ఓ. కె.వెంకటేష్ పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలు పరిష్కారం



జీలుగుమిల్లి,మేజర్ న్యూస్: రెవెన్యూ సదస్సుల్లో రైతులు తమ సమస్యలను దరఖాస్తు చేసుకుంటే పరిష్కారానికి కృషి చేయనున్నట్లు డి ఎల్ పి ఓ రజవుల్ల, డిప్యూటీ తాసిల్దారు ఉదయ్ పేర్కొన్నారు. బుధవారం పూచికపాడు గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా జడ్పిటిసి మల్లం వసంతరావు ఇచ్చేశారు. రెవెన్యూ పరిధిలో ఉన్న ప్రతి రైతు భూ సమస్య ఉంటే సదస్సులను ఉపయోగిం చుకోవాలని సూచించారు. పూచికపాడు గ్రామానికి స్మశాన వాటికకు వెళ్లేందుకు దారి ఇవ్వడం లేదంటూ వినతిపత్రాన్ని అందించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. గతంలో రెవెన్యూ అధికారులు దారి కేటాయించినప్పటికీ ఓ గిరిజన రైతు కంచి అడ్డుగా వేసి స్మశానానికి వెళ్లకుండా దౌర్జన్యం చేస్తున్నట్లు పేర్కొన్నారు. సమస్యను పరిష్కరించాల్సిందిగా వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ శాఖ పి అప్పారావు, వీఆర్వో తిరుపతమ్మ, వీఆర్ఏ. రవితేజ, పి అనిల్, ఉప సర్పంచ్. కుమ్మరపల్లి పుల్లారావు, కూటమి నాయకులు వీరంకి పాపారావు, కర్పూరం మురళీకృష్ణ, మడివి నారాయణ రైతులు పాల్గొన్నారు.

# ఐదుగురు సెయింట్ థెరిస్సా అధ్యాపకులకు డాక్టరేట్లు



ఏలూరు,మేజర్ న్యూస్ : స్థానిక సెయింట్ థెరెసా మహిళా స్వయం ప్రతిపత్తి కళాశాలలో వివిధ విభాగాలకు చెందిన ఐదుగురు అధ్యాపకులు విజయవంతంగా డాక్టరేట్ పట్టాలను పొందారు. మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్ విభాగానికి చెందిన సీనియర్ అధ్యాపకులు, పీజీ డైరెక్టర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అయిన డాక్టర్ సుశీల మ్యాథమెటికల్ అప్లికేషన్ ఇన్ మోడలింగ్ అండ్ యుటిలైజేషన్ ఆఫ్ రోబోట్స్ ఇన్ సిట్యుయేషన్ ఆఫ్ పాండెమిక్ అనే అంశంపై ఆమె చేసిన విశేషమైన పరిశోధనకు గాను డాక్టరేట్ పట్టాను పొందారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆంగ్ల అధ్యాపకు రాలు డాక్టర్ సిస్టర్ మరియా క్రిస్టియా పాపల్ ఎన్సైక్లికల్లోస్ సోషియో ఎన్విరాన్మెంటల్ ఎథిక్స్ రివ్యూ ఆఫ్ ద పీరియడ్ (1891 -- 2020) పై ఆమె చేసిన అధ్యయనానికి డాక్టర్ పటాను సాధించారు. ఆంగ్ల విభాగానికి చెందిన డాక్టర్‌గాలి దుర్గా వైష్ణవి" సమకాలీన రచయిత్రులు కవితా కేన్, నేటెడ్ రాసిన భారతదేశం, గ్రీక్ ప్రాణాల రచనలలో స్త్రీ:గుర్తింపు 'అనే అంశంపై పరిశోధన చేశారు. అదే విభాగానికి చెందిన డాక్టర్ దాసరి మణి భాగ్యశ్రీ" ప్రవాస సాహిత్యకారులైనచిత్ర బెనర్జీ దివాకారుని అమ్మండ ఎలియట్ రచనలలో పురాణాలు జానపద సాహిత్యం" అనే అంశంపై పరిశోధన గావించారు. ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగానికి చెందిన అధ్యాపకురాలు డాక్టర్ ఎం షారోన్ సుష్మ విశాఖపట్నంలోని గీతం యూనివర్సిటీ నుంచి పాలలో మైక్రో ప్లాస్టిక్‌ను గుర్తించడం వాటి వర్ణన అనే అంశంపై పరిశోధన గావించి డాక్టరేట్ పట్టాను పొందారు. డాక్టరేట్ పట్టాలను పొందిన అధ్యాపకులను ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మెర్సీ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

# అగ్నిమాపక శాఖకు రూ.253 కోట్లు మంజూరు

## – రాష్ట్ర విపత్తు, శాఖ అదనపు డైరెక్టర్ జి.శ్రీనివాసులు



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** అగ్నిమాపక సేవల శాఖకు 15వ ఆర్థిక సంఘానికి చెందిన ,,రూ.253 కోట్లు మంజూలైనట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు, స్పందన,అగ్నిమాపక సేవల శాఖ అదనపు డైరెక్టర్ జి.శ్రీనివాసులు తెలిపారు. ఆయన భీమడోలు అగ్నిమాపక కేంద్రాన్ని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ నాగరాజు తో పాటు, సహాయ అధికారి నాగబాబు ఇతర సిబ్బంది ఆయనను సాదరంగా ఆహ్వానించారు. వారి నుంచి గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. అనంతరం రికార్డుల పరిశీలన, భీమడోలు కేంద్రం ద్వారా అందుతున్న సేవలు, ఇతర అవసరాలు గురించి అడిగి తెలుసుకున్నారు. వివిధ విభాగాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భీమడోలు అగ్నిమాపక కేంద్రానికి కేటాయించిన ప్రత్యేక వాహనం శిథిలావస్థకు చేరినట్లు గుర్తించారు. భీమడోలు అగ్నిమాపక కేంద్ర పరిసరాల్లో వివిధ పరిశ్రమలు, వాగులు కాల్వలు, రెండు జాతీయ రహదారులు తోపాటు వివిధ రాష్ట్రీయ రహదారులు ఉన్న కారణంగా భీమడోలు కేంద్రానికి. ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తాజాగా మంజూరైన 15వ ఆర్థిక సంఘం నిధులలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వాటా ఉందన్నారు. వీటితో రాష్ట్రవ్యాప్తంగా 17 అగ్నిమాపక నూతన కేంద్రాలను ఏర్పాటు చేయను న్నామని, ఇప్పటికే సేవలందిస్తున్న 35 అగ్నిమాపక కేంద్రాలను ఆధునికరించనున్నట్లు తెలిపారు. వీటితో పాటు అదనంగా పలు అధునాతన పరికరాలను సమకూర్చ మున్నట్లు వెల్లడించారు. భీమడోలు అగ్నిమాపక కేంద్రానికి శిథిలమైన అగ్నిమాపక వాహనం స్థానంలో నూతన వాహనాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. ఇదే క్రమంలో అగ్నిమాపక కేంద్ర పరిధిలో జాతీయ రహదారులు ఉండటం, తరచూ రోడ్డు ప్రమాదాలు జరగటం గుర్తించామని, అన్నారు. అధునాతన పరికరాలతో కూడిన మిస్ట్ వాహనాన్ని భీమడోలుకు కేటాయించనున్నట్లు తెలిపారు. ఈ తరహా వాహనం ఏలూరు జిల్లా స్థాయిలో భీమడోలు మాత్రం అందుబాటులో ఉంటుందన్నారు. అగ్నిమాపక కేంద్రం పరిసరాలలో గల కాలువలు ,వాగులు,నూతులు ఎక్కువగా ఉన్నందున కొంతమంది నీటిలో మునిగి చనిపోవడం వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, అగ్నిమాపక కేంద్రానికి దీనికోసం కేటాయించిన పరికరాలు పాడైన కారణంగా వాటి స్థానంలో సదరు పనుల వినియోగం కోసం అధునాతన పరికరాలు సమకూర్చనున్నట్లు తెలిపారు.

# జాబ్ మేళాలో 19 మందికి ఉద్యోగాలు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్,జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త అధ్వర్యంలో ప్రభుత్వ ఐ.టీ.ఐ కళాశాల సత్రంపాడులో బుధవారం నిర్వహించిన జాబ్ మేళాకు 36 మంది యువత హాజరు కాగా 19 మంది వివిధ కొలువులకు ఎంపిక చేసినట్లు ఏలూరు జిల్లా నైపుణ్యభివృది సంస్థ అధికారి ఎన్. జితేంద్ర బాబు, తెలిపారు. ఈ జాబ్‌మేళాలో అపోలో ఫార్మసీ, ఎల్.ఐ.సి, శ్రీరామ్ చిట్స్‌ల కంపెనీల ప్రతినిధులు పాల్గొనడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.రజిత, ఇ.ఓ.వి.జి వి. వరలక్ష్మి, ఎట్కపి ప్రవీణ్, జిల్లా ప్లేసిమెంట్ అధికారి కె.ప్రవీణ్, కోఆర్డినేటర్ శ్యామ్, రాజేశ్వరి, పాల్గొన్నారు.

# సుందరయ్య గ్రంథాలయం, ప్రజాశక్తి బుక్ హౌస్ పున:ప్రారంభం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** అభ్యుదయ సాహిత్యానికి నిలువెల్ల ప్రతిరూపం సుందరయ్య గ్రంథాలయం, ప్రజా శక్తి బుక్ హౌస్ అని ప్రభుత్వ ఆసుపత్రి మాజీ సూపరింటెంట్ రావి గోపాలకృష్ణయ్య అన్నారు. బుధవారం స్థానిక పవర్ పేట వద్ద ఉన్న సుందరయ్య గ్రంథాలయం,ప్రజాశక్తి బుక్ హౌస్ ను పున:ప్రారంభించారు. ఈ సందర్భంగా రావి గోపాలకృష్ణయ్య గ్రంథాలయం ప్రారంభించగా, గ్రంథాలయాల రాష్ట్ర నాయకులు లేళ్ళ వెంకటేశ్వరరావు బుక్ హౌస్‌ను ప్రారంభించారు. అనంతరం గ్రంథాలయ నిర్వహణ కంది విశ్వనాథం అధ్యక్షతన జరిగిన సభలో రావి గోపాల కృష్ణయ్య, లేళ్ళ వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ, ప్రజాశక్తి మేనేజర్ పి.నారాయణరాజు, డెస్క్ ఇన్చార్జి వి.శివప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో గ్రంథాలయం బుక్ హౌస్ ద్వారా పేద విద్యార్థులకు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అభ్యుదయ సాహిత్య అందించడం కోసం ఏర్పాటు చేస్తామన్నారు. గ్రంథాలయం నిర్వహణలో పాటు ప్రజాశక్తి బుక్ హౌస్ నడపటం దానిని ప్రజలందరకు అవసరం అన్నారు. రానున్న కాలంలో సేవా సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఇక్కడ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఇసాక్, సిహెచ్ సుందరయ్య, టిపిఆర్ దొర, పిచ్చిక అదిశేషు,ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు సాగులో ఇ -పంట నమోదు కీలక పాత్ర





**భీమడోలు,మేజర్‌న్యూస్ :** రైతులకు సాగు ప్రారంభించిన నుంచి, వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్ కు చేరి సొమ్ములు వారి ఖాతాలకు జమతయ్యేంత వరకు ఇ-పంట నమోదు కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి షేక్ హబీబ్ భాష తెలిపారు. అంబరుపేట గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వివిధ అంశాలపై రైతులతో చర్చించారు. ధాన్యం తరలింపు విషయమై ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొన్నారా అంటూ ఆరా తీశారు. దాళ్వా ప్రారంభమైన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఇ పంటలో నమోదు కావాలని సూచించారు. ఇదేవిధంగా పంట బీమా పై రైతులకు అవగాహన కల్పించారు. పంటల వారీగా చెల్లించవలసిన ప్రీమియం, ఇతర అంశాల గురించి వివరించారు. అనంతరం వ్యవసాయ శాఖ భీమడోలు సహాయ సంచాలకులు రాజకుమారి, వ్యవసాయ అధికారి ఎస్.పి.వి. ఉషారాణి మాట్లాడుతూ మండలంలో మొక్కజొన్న సాగు పనులు జరుగుతున్నాయని,పంట నమోదు కార్యక్రమం పూర్తయిందని తెలిపారు. ఇక.వరి.పరంగా మండలంలో 12,825 ఎకరాల విస్తీర్ణంలో సాగు జరుగుతుందని, అంచనాలు ఉన్నాయన్నారు. దీనికోసం 641 ఎకరాల విస్తీర్ణంలో నారు మళ్ళను వేయవలసి ఉండగా, ఇంతవరకు 286 విస్తీర్ణంలో నారు మళ్ళు పూర్తయ్యాయన్నారు. అధిక శాతం రైతులు స్వల్పకాలిక రకాలైన ఎం టి యు 1121,పి.ఆర్.(పంజాబ్ రకం)126 సాగు చేస్తున్నారని జిల్లా వ్యవసాయ అధికారి దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో అంబరుపేట గ్రామ సచివాలయ వ్యవసాయ సహాయకులు భారతి, రైతు ప్రముఖులు దూసనపూడి పుల్లయ్య నాయుడు, ఏసురత్నం, పాల్గొన్నారు.

# మొక్కజొన్న సీడ్ రైతులకు వ్యవసాయ అధికారి సూచన



**చాట్రాయి.మేజర్‌న్యూస్** సీడ్ మొక్కజొన్న వేసే రైతులకు మండల వ్యవసాయ అధికారి బుధవారం మొక్కజొన్న పంటలను. పరిశీలించిపలు సూచనలు చేశారు సీడ్ మొక్కజొన్న వేసిన రైతులు ఆ యొక్క కంపెనీల నుండి తప్పనిసరిగా అగ్రిమెంట్ బాండ్ తీసుకోవాలని ఏదైనా సమస్య వచ్చినప్పుడు కంపెనీ నుండి వచ్చిన కొంతమంది ప్రతినిధులు కనిపించకుండా పోతున్నారని దీనివల్ల రైతులు చాలా తీవ్ర ఇబ్బందులు కొన్ని సందర్భాల్లో, ఎదుర్కొంటున్నారని ఎలాంటి సమస్యలు లేకుండా ఉండాలంటే రైతులు తప్పనిసరిగా కంపెనీ అగ్రిమెంట్ బాండ్ దగ్గర ఉంచు కోవాలని. ఇక కమర్షియల్ మొక్కజొన్న వేసే రైతులు భూమిని దున్నకొండ జీరో టిల్‌ఏస్ విధానంతో 4వేల రూపాయలు ఖర్చు రైతులు తగ్గించుకోవచ్చని రైతులు విత్తనాలు వాడే ముందు కలుపు శుద్ధి కోసం నయాం ట్రెనిఫాల్. దయామి తొక్సవే మంజులతో విత్తన శుద్ధి చేసుకుని విత్తనాలు పెట్టుకోవాలని మండల వ్యవసాయ అధికారి శివశంకరు. పేర్కొన్నారు

# మానవత చే పేద వృద్ధ దంపతులకు గ్యాస్ కనెక్షన్

## – పరిమళించిన మానవత్వం

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** వృద్ధాప్యం, పేదరికం..ఆ దంపతులకు శాపం..నా అనే వారు లేక ఆదుకునేవారు కానరాక అల్లాడుతున్న చీటికిన సత్య నారాయణ, సీతమ్మ అనే నిరుపేదలకు మానవత సేవా సంస్థ చేయూత నివ్వటం అభినందనీయం అని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక గౌరీశంకరపురం స్కూల్ వద్ద ఇస్త్రీ బండి నడుపుతూ బ్రతుకుతున్న నిరుపేద లైన సత్యనారాయణ, సీతమ్మ కుటుంబానికి తమ సంస్థ సభ్యుల ఆర్థిక సహాయం ద్వారా గ్యాస్ కనెక్షన్ అందజేశారు. సత్య నారాయణకు ఇరవై ఏళ్లక్రితం పాము కరవటంతో ఎడమ కాలుకు అయిన గాయం వల్ల పుండు పడిందని నిలబడి పని చేయటానికి అవకాశం లేని పరిస్థితి..73,74,,ఏళ్ల వయస్సు లో ఆ దంపతులు ఒకరికి ఒకరు తోడు నీడగా అద్దె ఇంట్లో బ్రతుకు బండి లాక్కుని వస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే వృద్ధాప్య పెన్షన్ కు తోడు ఇస్త్రీ బండి ద్వారా వచ్చే అరకొర ఆదాయమే వారికి జీవన భృతి. ఎదిగిన కొడుకు రెండు కిడ్నీలు పోయి అకాల మరణం చెందటంతో వారిని పోషించే దిక్కు లేకుండా అయ్యింది.ఈ నేపథ్యంలో కొందరు దాతలు ఇచ్చే కిరాణా సరకులు ఇతర సాయంమే ద్వారా ఆ వృద్ధ దంపతులకు అసరా. ఏఏ నేపథ్యంలో మానవత జిల్లా



కన్వీనర్ త్రిపుర రమేష్ ద్వారా వీరి దీన స్థితి గురించి తెలుసుకున్న ఉపాధ్యక్షుడు అల్లూరి రామకృష్ణ, మహంకాళి రంగ ప్రసాద్, పల్లి వెంకట రెడ్డి, చీమ కుర్తి చిన సుబ్బారావు, మహంకాళి రంగ ప్రసాద్ తలో వెయ్యి అందించినట్టు కార్యదర్శి గద్దె సత్యనారాయణ, తెలిపారు. మిగతా మొత్తం రూ 1650 మానవత ఫండ్ నుంచి ఇచ్చి గ్యాస్ కనెక్షన్ అందజేశారు. కార్యక్రమంలో దాతలుతో పాటు ట్రెజరర్ ఇమ్మంది మాధవరావు, అనన్య చిత్రం డైరెక్టర్ బి.ప్రసాద్ రాజు, సీనియర్ జర్నలిస్ట్ కె ఎస్ శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# 13న స్వర్ణాంధ్ర - 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ

**- విజయవాడకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలి**

**- అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన జెసి ధాత్రిరెడ్డి**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** విజయవాడలో నిర్వహించు స్వర్ణాంధ్ర @2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణకు జిల్లా నుండి వివిధ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యులు కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి కోరారు. ఈనెల 13వ తేదీ శుక్రవారం విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో స్వర్ణాంధ్ర@2047 విజన్ డాక్యుమెంట్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరిస్తున్న సందర్భంలో జిల్లాస్థాయిలో ఏర్పాట్లను సంబంధిత అధికారులతో జెసి ధాత్రిరెడ్డి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమం 13వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం సమయానికి ముగుస్తుందన్నారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో ముఖ్యమంత్రి విజన్ డాక్యుమెంట్ ను ఆవిష్కరిస్తారన్నారు.ఈకార్యక్రమంలో ఎగ్జిబిషన్,సాంస్కృతిక కార్యక్రమాలు, డ్రోన్ షో, ప్రముఖుల ప్రసంగాలు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర తదితర 9 జిల్లాల నుండి విచ్చేసే వారికి ఏలూరు జిల్లాలో ఆతిథ్యం అందించేందుకు తగు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయా జిల్లాలకు సంబంధించి ఆయా శాఖల అధికారులను నోడల్ అధికారులుగా నియమించారు. అదే విధంగా ఏలూరు జిల్లానుంచి సుమారు వెయ్యి మంది వరకు ఆయా వర్గాల ప్రజలను 20 బస్సుల్లో ఈ కార్యక్రమానికి హాజరు అయ్యేలా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇందుకు సంబంధించి డ్వామా పిడి, దెందులూరు తహశీల్దారు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యం. ముక్కంటి, కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటుచేసి వారి రాకపోకలకు తగిన రవాణా సౌకర్యాలతో పాటు తగిన వసతి, భోజన సౌకర్యాలు ఏర్పాట్లకు సూచనలిచ్చారు. ప్రతి బస్సుకు ఒక కానిస్టేబుల్, ఒక అధికారికి విధులను కేటాయించడం జరిగిందన్నారు.ప్రతి బస్సుకు సంబంధించి డ్రైవర్ పేరు,ఫోన్‌నెంబరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అధికారులకు అప్పగించిన బాధ్యతలను పటిష్టంగా నిర్వహించాలని, సకాలంలో ఏర్పాట్లు అన్నింటిని పూర్తిచేసి కార్యక్రమం విజయవంతానికి కృషి చేయాలని తెలిపారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, డిఆర్‌డిఏ పిడి ఆర్.విజయరాజు,జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్ .కె. హబీబ్ భాషా, డ్వామా పిడి వెంకట సుబ్బారావు, సోషల్ వెల్ఫేర్ జెడి వి. జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడిటర్ రామరాజు విగ్రహం ఏర్పాటుకు కృషి


**- మంత్రి రామానాయుడు**



**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** విద్యాసంస్థల ప్రాంగణంలో ప్రముఖ ఆడిటర్, చాంబర్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కలిదిండి రామరాజు విగ్రహ ఏర్పాటుకు బాధ్యత తీసుకుంటానని రామానాయుడు తెలిపారు. పట్టణంలో మున్సిపాలిటీ పరంగా జరిగే కాంప్లెక్స్ కు ఆయన పేరు పెడతామన్నారు. ప్రతి ఏటా సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించే స్టేట్ లెవెల్ వాలీబాల్ టోర్నమెంటును ఈసారి ఆయన పేరుతో నిర్వహించబోతున్నట్లు మంత్రి రామానాయుడు వెల్లడించారు. ఇటీవల మృతి చెందిన రామరాజు దశదిన కార్యక్రమంలో భాగంగా జరిగిన సంతాప సభలో రామరాజు గురించి మంత్రి మాట్లాడుతూనాకు తండ్రి లాంటి రామరాజు లేని లోటు వ్యక్తిగతంగా తీరలేనిదన్నారు. నా ఆత్మబంధువుగా ఎల్లప్పుడూ కష్టసుఖాల్లో పాలుపంచుకునే మంచి మనస్తత్వం గల రామరాజు నేడు భౌతికంగా లేరనేది జీర్ణించుకోలేక పోతున్నానన్నారు. 1982 నుంచి తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా నిలవడమే కాదు. ముఖ్యమంత్రి చంద్రబాబు అంటే ఎంతో అభిమానం కూడా అని చెప్పారు. 2014లో నాకు మొదటిసారి శాసనసభ్యుని పార్టీ టికెట్ ఇస్తే గెలిపించి తీసుకువస్తానని చంద్రబాబు వద్దకు తీసుకెళ్లి అన్న మాట ప్రకారం నా గెలుపుకు అన్ని విధాలా కృషి చేశారు. 2019లో నా గెలుపులో రాష్ట్రంలో అనేక ఇబ్బందులు ఉన్నా అండగా నిలిచారు. ఇటీవల జరిగిన 2024 ఎన్నికలలోను కీలకపాత్ర పోషించారన్నారు.నాకు వ్యక్తిగతంగాను, కుటుంబ పరంగాను ఎంతో తోడ్పాటును అందించారని, ఆయన ఆశయ సాధనకు పనిచేస్తానన్నారు. ఆయన నేడు భౌతికంగా లేకపోయినా నా హృదయంలో చిరస్మరణీయులు. ఆయన రుణం తీర్చుకునే విధంగా నడుచుకుంటూ వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, ఆయన కుటుంబానికి ధైర్యం ఇవ్వాలని భగవంతుని కోరుకుంటున్నానని మంత్రి రామానాయుడు తెలిపారు.

# వెళ్లలేను - వదలలేను ! ఏమిటి పాలకొల్లు వైసిపి?

**పాలకొల్లు,మేజర్ న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల తరువాత వైసిపి పార్టీ అధికారం కోల్పోయాక, అనేక చోట్ల మార్పులు, చేర్పులు చేయాలని సంకల్పించింది. వైసీపీ అధిష్టానం ఉన్న అతికొద్ది మంది క్యాడర్ లోను కొందరు నాయకులు వేరే పార్టీలోకి జంప్ చేస్తున్నారు, మరీ ముఖ్యంగా పాలకొల్లు నియోజకవర్గాన్ని తీసుకుంటే ఎన్నికల ముందు వైసీపీ పార్టీ ఇన్చార్జిలుగా కవురు శ్రీనివాసును కొన్ని రోజులు నియమించారు.ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో వీరవాసరానికి చెందిన గుడాల గోపిని తెరపైకి తెచ్చారు,గుడాల గోపి ఎన్నికల్లో డబ్బులు పంచే విషయంలో చేసిన పొరపాట్లకు పార్టీని అతలాకుతలం చేశారనే విమర్శలు వినిపించాయి ,పార్టీని నమ్ముకుని ఎప్పటినుంచో ఉన్న మాజీ ఎమ్మెల్సీ మేక శేషబాబుని పార్టీ సస్పెండ్ చేసింది, సీనియర్ నాయకుడి ని ఆ పార్టీ కోల్పోవడం కొంత క్యాడర్ విస్మయానికి గురయ్యారు.



నర్సాపురం మాజీ ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజు వైఖరితో వైసీపీ పార్టీనికి తీరని నష్టం వాటిల్లిందని విమర్శలు ఆ పార్టీలో వినిపిస్తున్నాయి ఇప్పటికీ పలువురు ఆ పార్టీ నేతలు గుసగుసలాడుకుంటున్నారు, ఇటీవల కలగంపూడిలో ముదునూరి ఇంటి వద్ద సమావేశం ఏర్పాటు చేయడం విధితమే, కొందరు చోటా నాయకులు ముదునూరిని మీ వల్లే పాలకొల్లు నియోజకవర్గం వైఎస్ఆర్‌సిపి పార్టీ నాశనమైందని ఆయనను ఒక మాజీ ఎంపిటీసీ ప్రశ్నించారు, తెలుగుదేశం పార్టీకి చెందిన ఒక బలమైన నాయకుడిని ఎదుర్కోవడానికి కాపు సామాజిక వర్గంలో ఉన్న నాయకులను పక్కనపెట్టి అప్పటి కాంగ్రెస్ పార్టీ ఉషారాణి టైంలో ఆలోచనలను ఇప్పుడు వైసీపీ అధిష్టానం ఆలోచిస్తే జరిగే పని కాదు, అని మొన్న జరిగిన ఎన్నికల్లో తేలింది, ఇప్పటికైనా తప్పులు సరిదిద్దుకోవడానికి సరైన ప్రణాళికలు రూపొందించలేకపోతున్నారని, కొందరు వైసిపి నాయకులు అనుకుంటున్నారు

ఎన్నికలలో పరాజయపొందాక, అధికార పక్షాన్ని ఎదుర్కొనే సత్తా లేని విధంగా వైసీపీ నాయకులు ఎవరికి వారు పట్టి పట్టనట్లు ఉన్నారని పార్టీలో కొంత క్యాడర్ ఆవేదన చెందుతున్నారు, పాలకొల్లు వైసిపి ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావును వ్యతిరేకించి ఒక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, అయితే ఎవరైతే వేదికపై ఉపన్యాసాలు ఇచ్చారో వారంతా కలిసి ఇటీవల ముదునూరి కార్యకర్తల సమావేశానికి హాజరవడం విశేషం.

## పరిశుభ్రమైన ఆహారాన్ని మాత్రమే అందించాలి

**- అపరిశుభ్రంగా ఉంటే చర్యలు : జెసి హెచ్చరిక**



**భీమవరం,మేజర్ న్యూస్ :** ఆహార పదార్థాలను అమ్మే వ్యాపారస్తులు ప్రజలకు పరిశుభ్రమైన ఆహారాన్ని మాత్రమే అందించాలని, అపరిశుభ్రతపై చర్యలు ఉంటాయని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత వ్యాపారస్తులను హెచ్చరించారు బుధవారం స్థానిక కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో కేవిజివిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన "పాన్ ఇండియా పోస్టాక్ ట్రైనింగ్" కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఫుడ్ వ్యాపారస్తులు అవగాహన, అనుభవం మాత్రమే కాక భారతీయ ఆహార భద్రత సంస్థ ఇంప్లిమెంటేషన్ కార్యక్రమమైన పోస్టాక్ కోర్సులలో శిక్షణ పొంది ఉండాలన్నారు.భీమవరం పట్టణంలో ఫుడ్ కోర్ట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరిగిందని, ఫుడ్ కోర్టు నందు వ్యాపారం చేసుకొనుటకు శిక్షణ పొందిన వారిలో ఎవరైతే హైజనిక్ పాటిస్తున్నారో వారికి మాత్రమే అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఫుడ్ సంబంధమైన వ్యాపారాలు చేసేవారు లైసెన్సు,పోస్టాక్ ట్రైనింగ్ సర్టిఫికెట్ లేకుండా ఆహార పదార్థాల వ్యాపారాలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్‌ఓ మొగలి వెంకటేశ్వర్లు, పోస్టాక్ ట్రైనింగ్ పార్ట్నర్ కెవిజిఎం కరపత్రాన్ని ఆవిష్కరించారు. భీమవరం పట్టణంలో హొటల్స్, బేకరీలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, చికెన్ సెంటర్లు, టీ స్టాల్స్,తదితర వ్యాపారస్తులకు పోస్ట్ క్ ట్రైనర్ పి.యశోదా దేవి అవగాహన కల్పించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో సౌత్ ఇండియా కెవిజివిఎం ఇంచార్జ్ టి.సింధు, సి.మోహన్ బాబు,పశ్చిమగోదావరి జిల్లా టీం హెడ్ వి.మాధవి, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్, భీమవరం పట్టణంలోని వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఏ.జి.పిగా తులసీదాస్ భాధ్యతల స్వీకరణ



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** నూతన ఏ.జి.పిగా అద్దాల వీర తులసీ దాస్ పదవి భాధ్యతలు స్వీకరించారు, ఆయనకు బార్ అధ్యక్షులు, జూనియర్ సివిల్ జడ్జి, కార్యవర్గం,బార్ అసోసియేషన్ సభ్యులు, ప్రత్యేక అభినందనలు తెలిపారు ,న్యాయ వాదులు ఇల్ల శివ సాంబ మూర్తి, కుక్కల రాంబాబు, వీరా జయ రామాంజనేయులు వీరాజీ, రాపాక ప్రభాకర్, జీకే ఎన్ సింహ ఉన్నారు,

## ఫ్యామిలీ ఫిజిషియన్ క్యాంపు వినియోగించుకోవాలి

**- జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ స్వరూప్**



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కాపవరం గ్రామంలో డాక్టర్ అద్దాల ప్రతాప్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుచున్న ఎఫ్‌పిసి క్యాంపును జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ స్వరూప్ సందర్శించి వైద్య సేవలు ఎలా ఉంచుచున్నవనీ వ్యాధిగ్రస్తులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సిడిఎన్‌సిడి కార్యక్రమం పర్యవేక్షించారు. అనంతరం పిహెచ్‌సిలోఓపి, పిహెచ్‌సిలో జరుగుతున్న ప్రసవాలు వివరములు అడిగి. రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం నవ్య జీవన్ ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు పీహెచ్ఎన్ పి .ఎలిజిబెత్. ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యవేణి. పీవీ స్వామి. రమేష్ బాబు. ఎస్.కె అమలేశ్వరావు. ముత్యవల్లి. యువతేజ.సుజ్ఞానమని. తారక సత్య. కే ప్రసాద్. అంగన్వాడీ కార్యకర్తలు. ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను అందరూ సద్వినియోపరచు కోవాలి : ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

**పెదవేగి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోనీ గ్రామాలలో రైతులు దీర్ఘ కాలంగా ఎదుర్కుంటున్న భూ సమస్యలను రెవిన్యూ గ్రామ సదస్సుల ద్వారా పరిష్కరించు కావాలని దెందులూరు ఎమ్ ఎల్ ఏ చింతమనేని ప్రభాకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన పెదవేగిలో రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సద స్సుకు ముఖ్య అతిథిగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు.ఈ సదస్సులలో పట్టాదారు పాస్ పుస్తకాలు, అడంగల్ సమస్యలు,సర్వే ,రీ సర్వే ,భూతగాదాలు,భూ ఆక్రమణలు,పుంత దారులు,డొంక దారులు,గ్రామ కంతాలు , బండి పుంతలు ఆక్రమణల వంటి సమస్యల పరిష్కారాన్నికి ఈసదస్సులు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పరిష్కార వేదికలని ఏం ఎల్ ఏ అన్నారు.రైతులు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మండలాల వారీగా నిర్వహిస్తున్న రెవిన్యూ గ్రామ సదస్సులు పెదవేగి మండలంలో కెకన్నాపురం ,చక్రాయగూడెం గ్రామాలలో ప్రారంభ మయ్యాయి,ఈ రెవిన్యూ గ్రామ సదస్సులకు దెందులూరు ఎమ్ఎల్ఏ చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు,గ్రామాలలో రైతులు తమ సమస్యలను రెవిన్యూ అధికారుల దృష్టికి తెచ్చారు.వాటి పై వెంటనే స్పందించి పెదవేగి




తహశీల్దార్ నేతృత్వంలో రెవిన్యూ అధికారులు సత్వర పరిష్కారాలు చూపాలని ఎమ్ ఎల్ ఏ చింతమనేని ఇన్చార్జి తహశీల్దార్ భ్రమరాంబ ను ఆదేశించారు,ఈ సదస్సులకు రైతులు పెద్ద ఎత్తున తరలి వచ్చి తమ తమ భూ సంబంధిత సమస్యలను అర్జీల ద్వారా తెలుపుకున్నారు,ఈ సదస్సులో మండల సర్వేయర్ మూర్తి,ఇన్చార్జి ఆర్ ఐ కె ఐ పి సారథి,వీ ఆర్ వోలు పాల్గొన్నారు,ఈసదస్సులు డిసెంబర్ 11వ తేదీ నుండి జనవరి 8వ తెదేవరకు జరుగుతాయని ఇన్ చార్జీ తహశీల్దార్ భ్రమరాంబ తెలిపారు.

# భయాందోళనలో రైతులు

### – ఒక పక్క మాసూళ్ళు, మరో పక్క దాల్వాకి సిద్ధం





**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:** వరుస తుపానులు రైతులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. సార్వ ప్రారంభంలోనే నారుమడలు ముంపునకు గురికాగా, రెండవ సారి నారుమడులు వేశారు. మరొకసారి తుఫాను రావటంతో అవి కూడా ముంపునకు గురయ్యాయి. ఇక చేసేదేమీ లేక 60 శాతం మంది రైతులు క్రాప్ హాలిడే ప్రకటించారు. ముంపునకు గురికాని నారుమడులను నాట్లు వేశారు. కోతలు ప్రారంభమయ్యేసరికి తుఫానులు కూడా మొదలయ్యాయి. ఒకదాని తర్వాత ఒకటి వస్తూ ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ధాన్యాన్ని రెండు రోజులు ఆరబెడితే తేమశాతం తగ్గి రేటు ఎక్కువగా వస్తుందని ఆశించిన రైతులకు మరో తుఫాను ప్రారంభం కావడంతో ఏదో రకంగా పండిన ధాన్యాన్ని గట్టెక్కించే ప్రయత్నంలో ఉన్నారు. దాల్వా సాగు కు కూడా సమయం మించి పోతూ ఉండటంతో నారుమడులు వేసి దాల్వా సాగుకు సిద్ధమవుతున్నారు. మండలంలోని కొప్పర్రు, మల్లవరం, ఎల్ బి చర్ల, చి ట్టవరం, నవరసపురం తదితర గ్రామాల్లో బుధవారం రైతులు ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

## పంగిడిగూడెంలో రెవెన్యూ సదస్సు హాజరైన అధికారులు, కూటమి నేతలు



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా భూమి సంబంధిత సమస్యలపై రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్న నేపథ్యంలో జంగారెడ్డిగూడెం మండలంలో ఈరోజు నుంచి రెవెన్యూ సదస్సులు ప్రారంభించారు.

మొదటిగా పంగిడిగూడెం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించగా ఈ సదస్సుకు ఆర్డీవో , ప్రత్యేక అధికారి కోట ప్రభాకర్, ఎమ్మార్వో స్లీవ జోజి గ్రామ సర్పంచ్ కోట వేంకటేశ్వర రావు, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ గ్రామ అధ్యక్షుడు లింగాల సత్యనారాయణ, ముమ్మ డి మాణిక్యం కొట్టారు ప్రసాద్ తాళ్లూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఈసందర్భంగా వక్తలు మాట్లా డుతూ గ్రామంలో ఉన్న భూ సమస్యలపై పరిష్కారానికిఈ సదస్సులు వినియోగించు కోవాలని కోరారు. ఈసందర్భంగా గ్రామంలో ఉన్న ప్రజలు వారి సమస్యలపై ఫిర్యాదు చేసారు.

# సమస్యల శాశ్వత పరిష్కారానికి మీ భూమి - మీ హక్కు దోహదం

### ఎమ్మెల్యే బడేటి చంటి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** గత వైసిపి ప్రభుత్వ అరాచక పాలనతో గ్రామస్థాయిల్లో నెలకొన్న భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి మీ భూమి – మీ హక్కు కార్యక్రమం ఎంతగానో దోహదమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరు సమీపంలోని శనివారపు పేట గ్రామ సచివాలయం వద్ద బుధవారం మీ భూమి – మీ హక్కు పేరుతో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి,, ఆ ప్రాంతానికి సంబంధించి భూపరమైన సమస్యలున్న వారినుండి వినతులు స్వీకరించారు. స్వయంగా ఆయనే ప్రత్యేకంగా సమస్యలను సైతం నమోదు చేసుకున్నారు. సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు కూడా జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ అరాచక వైసిపి ప్రభుత్వ పాలన కారణంగా గత ఐదేళ్ళలో రెవెన్యూ పరంగా అనేక సమస్యలు తిష్టవేశాయని ఆరోపించారు. అంతేకాకుండా అనేక అవకతవకలు చోటుచేసుకోవడంతో కూటమి ప్రభుత్వాధినేతలు వాటిన్నింటిపై ప్రత్యేక దృష్టిసారించి, పరిష్కారాలందించే క్రమంలో మీ భూమి – మీ హక్కు పేరుతో రెవెన్యూ సదస్సులను నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమం ఏలూరు నియోజకవర్గంలో విలీనమైన 7 గ్రామ పంచాయతీల ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు అందించేందుకు దోహదపడుతుందన్నారు. ప్రభుత్వం అందించే సేవల్ని ప్రజలు కూడా సద్వినియోగం చేసుకోవాలని తద్వారా ప్రభుత్వ లక్ష్యాలు సత్ఫలితాలందించే దిశగా సాగుతాయని ఎమ్మెల్యే చంటి సూచించారు. ఈ సదస్సులో డిప్యూటి కలెక్టర్ ఎం. ముక్కంటి, ఏలూరు అర్బన్ తహశీల్దార్ జీ.వి. శేషగిరి, కో – ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, కార్పొరేటర్ గునిపూడి శ్రీనివాసరావు, కో అప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, పెద్దిబోయిన శివప్రసాద్, రెడ్డి నాగరాజు, మాజీ కార్పొరేటర్ గూడవల్లి వాసు,మాజీ ఎంపిపి అద్దంకి రాంబాబు, టిడిపి నాయకులు కడియాల విజయలక్ష్మి, లంక వెంకట రాజశేఖర్, లంకపల్లి మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల్లో 4 ఆర్జీలు



**చాట్రాయి,మేజర్ న్యూస్** మండలంలో బుధవారం నాడు ప్రభుత్వం తలపెట్టిన రెవెన్యూ సదస్సులో జనార్దనవరం గ్రామంలో రెవెన్యూ సదస్సు తాసిల్దార్ ప్రశాంతి సమక్షంలో నిర్వహించారు ఈ సదస్సుకు నాలుగు ఆర్జీలు వచ్చాయని తాసిల్దార్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు. పామర్తి నాగేశ్వరరావు మాజీ సర్పంచ్ దుర్గారావు. కలకొండ భాస్కరరావు రెవెన్యూ కార్యదర్శి పలువురు ఈ.కార్యక్రమంలో పాల్గొన్నారు

## ముగిసిన అటల్ టింకరింగ్ ల్యాబ్ వర్క్ షాప్



**ఏలూరు,మేజర్ న్యూస్ :** డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకులం, వట్లూరు నందు గత 3 రోజులుగా జరుగుతున్న అటల్ టింకరింగ్ ల్యాబ్ వర్క్ షాప్ బుధవారం ముగిసింది. ఈ మూడు రోజుల్లో స్ట్రింగ్ ఆర్ట్,ఫ్యాన్ ఆటో మిషన్,ఆటోమేటిక్ పార్కింగ్ సిస్టమ్ ప్రాజెక్ట్స్ మీద శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రామచంద్ర కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్, ఏలూరు హెచ్. ఆర్ ప్రసాద్ పాల్గొన్నారు. డి.ఎస్.ఓ సోమయాజులు,కళాశాల ప్రిన్సిపాల్ దాసరి మేరీ ఝాన్సీ రాణి ఉపాధ్యాయులకు సర్టిఫికెట్స్ అందిచడం జరిగింది.

## 12,13 తేదీలలో సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ

**ఇరగవరం మేజర్ న్యూస్:** ప్రిన్సిపాల్( డిపిఆర్‌సీ) ముఖ్యకార్య నిర్వహణ అధికారి ఏలూరు వారి ఆదేశాలనుసరించి మండల స్థాయి అధికారులకు, పంచాయితీ సర్పంచ్ లకు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (ఎల్‌యస్‌డిజి) అంశంపై శిక్షణ తరగతులు నిర్వంచను న్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.శ్రీనివాస్ తెలిపారు. మండల స్థాయి అధికారులు, గ్రామస్థాయి అధికారులు, సర్పంచ్ లకు తరగతులు మండల పరిషత్ కార్యాలయం నందు ఏర్పాటు చేశామన్నారు.ఈ నెల 12నుండి 13వరకు మొదటి బ్యాచ్, 17నుండి 18వరకు రెండొవ బ్యాచ్, 19నుండి 20వ తేదివరకు మూడవ బ్యాచ్‌లు చొప్పున ప్రతి బ్యాచ్‌కి రెండు రోజుల చొప్పున జరుగుతాయని తెలిపారు. అందురు తప్పక హాజరుకావాలని చెప్పారు.

## భూ సమస్య పరిష్కారానికే రెవిన్యూ సదస్సులు




**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** గ్రామాల్లోని భూ సమస్యల పరిష్కారానికి రెవిన్యూ సదస్సులు ఉపయోగపడతాయని తాసిల్దార్ చలపతిరావు అన్నారు. మండలంలోని అంతర్వేది గూడెం గ్రామంలో బుధవారం రెవెన్యూ సదస్సులు నిర్వహిం చారు. ఈకార్యక్రమానికి సర్పంచ్ దుర్గాప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ చలపతిరావు మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలకు భూ సమస్య ఉంటే ఒక్క అర్జీతో సమస్య పరిష్కారం అవుతుందని ఆయన తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సదస్సులో ఎంపీటీసీ గోవిందరాజులు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు, మాజీ సర్పంచ్ కొమరం మల్లేశ్వర రావు తదితరులు ఉన్నారు.

# భూ వివాదరహిత జిల్లాగా ఏలూరు

**- తొలిరోజు 34 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు**
**- 278 దరఖాస్తులు స్వీకరించగా,**
**26 దరఖాస్తులు అక్కడికక్కడే పరిష్కారం**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** భూ వివాద రహిత జిల్లాగా ఏలూరు జిల్లాను రూపొందించ డానికి రెవిన్యూ సదస్సులు ఎంతగానో తోడ్పడతాయని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి చెప్పారు. ఏలూరు జిల్లాలో భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మీ భూమి మీ హక్కు' పేరుతో తొలిరోజు బుధవారం ఏర్పాటుచేసిన రెవిన్యూ సదస్సుల నిర్వహణపై జేసీ వివరాలు తెలియజేసారు. జిల్లాలో మొత్తం 664 రెవిన్యూ గ్రామాలుండగా తొలిరోజు బుధవారం 34 గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. ఏలూరు డివిజన్‌లో 254 రెవిన్యూ గ్రామాలు ఉండగా వాటిలో 14 గ్రామాలలోను ,జంగారెడ్డిగూడెంలో 266 రెవిన్యూ గ్రామాలు ఉండగా 14 గ్రామాలలోను , నూజివీడు డివిజన్‌లో గ్రామాలు ఉండగా వాటిలో 6 గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు.

తొలిరోజు మొత్తం 278 దరఖాస్తులు అందాయని, వాటిలో 26 దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించడం జరిగిందన్నారు. రెవిన్యూ సదస్సులలో అందిన విజ్ఞప్తులను 45 రోజులలోగా పరిష్కరించడం జరుగుతుంద న్నారు. రెవిన్యూ సదస్సులు విజయవంతంగా నిర్వహించేం దుకు ప్రతీ మండలానికి జిల్లా స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించడం జరిగిందన్నారు.

# పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం





**- పట్టించుకునే వారు కరువు**
**- లక్షలాది ప్రభుత్వ సొమ్ము వృధా**

ఇరగవరం మేజర్ న్యూస్ : దారిద్ర్య రేఖకు దిగువస్థాయి బీపిఎల్ లో ఉన్నవారి ఆకలి తీర్చడానికి కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న రేషన్ సరుకులు దళారులకు వరంగా మారింది. ఒకటో తారీకు వస్తే చాలు గ్రామాల్లో రేషన్ బియ్యం కొనుగోలుదారులు వీధులగుండా యదేచ్ఛగా తిరుగుతూ బియ్యం కొనుగోలు చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో డీలర్లు, (యమ్.డి.యూ) మండల రేషన్ పంపిణి విభాగం పంపిణి దారులు సైతం కొనుగోలు దారులకు సహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. రేషన్ పంపిణికి ప్రతినెలా కోట్ల రూపాయిలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం రేషన్ బియ్యం విక్రయాన్ని నిరోదించడంలో విఫలమయింది. కనీసం రేషన్ బియ్యంలో ఏమేమి పోషకాలు ఉన్నాయో సరియైన అవగాహనా కల్పించకపోవడం వలన బియ్యాన్ని యదేచ్ఛగా అమ్ముకుంటున్నారు. ఇరగవరం మండలంలో 38 రేషన్ షాపులు ఉండగా 22వేల312 రేషన్ కార్డులు ఉన్నాయి. 13 రేషన్ పంపిణి వాహనాలద్వారా లబ్దిదారులకు అందజేస్తున్నారు. ఈ రేషన్ బియ్యంలో ఫోర్టఫైడ్ అధిక పోషక విలువలు ఉన్న బియ్యన్ని కలుపుతున్నారు. ఇతర సంస్థలనుండి కొనుగోలు చేయడానికి ఒక కిలో బియ్యానికి నలభై నుంచి యాభై రూపాయిలు చెల్లిస్తున్నారు. కానీ లబ్ధిదారులు మాత్రం 10 నుండి 15 రూపాయలకు విక్రస్తున్నారు. దీనిని అరికట్టడానికి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇకనైనా అధికారులు వీటిపై అవగాహన కల్పించి క్రయ విక్రయలు అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

## 13న విజయవాడలో స్వర్ణాంధ్ర - 2047 విజన్ డాక్యుమెంట్ విడుదల సభ
# విజయవంతం చేయాలని అధికారులకు జెసి ఆదేశం



**భీమవరం,మేజర్‌న్యూస్:** స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ విడుదల సందర్భంగా జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించనున్న ప్రజలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.డిసెంబర్ 13న విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో స్వర్ణాంధ్ర ు 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ సభకు జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించనున్న వివిధ వర్గాల ప్రజలను పంపడానికి చేయవలసిన ఏర్పాట్లపై జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి జిల్లా అధికారులతో పలుమార్లు టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఏ ఏ శాఖల ద్వారా ఏ ఏ వర్గాల వారిని ఆహ్వానించాలి, వారికి జిల్లా యంత్రాంగం చేస్తున్న ఏర్పాట్లను ఎలా వివరించాలి, తదితర అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కొందరు సొంత వాహనాల ద్వారా సభా ప్రాంగణానికి చేరుకుంటారని, వారికి వాహన పాసులు అందజేయడానికి సమాచారాన్ని సేకరించాలన్నారు. అలాగే ఐదు బస్సులలో 250 మంది ప్రజలను తరలించేందుకు అన్ని ఏర్పాట్లను ఓటికి రెండుసార్లు పరిశీలించుకోవాలన్నారు. ప్రతి బస్సుకు ఒక కానిస్టేబుల్ కు, ఒక రెవిన్యూ అధికారికి విధులను కేటాయించాలని ఆదేశించారు. 13వ తేదీ 9 గంటలకు ప్రారంభమయ్యే సభకు జిల్లా నుండి వెళ్లాలంటే వేకువజామునే బయలుదేరవలసి ఉంటుందని, ఏలూరు జిల్లాకు దగ్గరలో ఉన్న మండలాల ప్రజలను పొట్టిపాడు టోల్ ప్లాజా మార్గం ద్వారా, కృష్ణా జిల్లాకు దగ్గరగా ఉన్న మండలాల ప్రజలను లోసరి వయా మచిలీపట్నం రోడ్డు మార్గం ద్వారా తరలించేందుకు రూట్ మ్యాప్ లను సిద్ధం చేసుకోవాలన్నారు. మార్గం మధ్యలోని టోల్ గేట్లను ముందుగానే సమాచారాన్ని అందించాలన్నారు. ప్రజలను ఆహ్వానించే సందర్భంలో పూర్తి ఆరోగ్యంగా ఉన్న వారిని మాత్రమే ఆహ్వానించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి నోడల్ అధికారిగా నరసాపురం ఆర్డీవో దాసిరాజును నియమించడం జరిగిందని, పర్యటన ఏర్పాటల్లో ఏదైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే ఆర్డీవో దృష్టికి తీసుకురావాలని తెలిపారు. భీమవరం కలెక్టరేట్ నందు కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అన్నారు.టెలి కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, సిపిఓ శ్రీనివాసరావు, నరసాపురం ఆర్టీవో దాసిరాజు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**సాగు నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల**
**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం,మేజర్‌న్యూస్:** సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసి నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో వెస్ట్రన్ డెల్టా మేజర్ ఇరిగేషన్ కు సంబంధించి 1,176 ప్రాదేశిక నియోజకవర్గాలకు, 98 నీటి సంఘాలకు, మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి 84 ప్రాదేశిక నియోజకవర్గాలకు, 14 నీటి సంఘాలకు, ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు ఎన్నిక, నీటి వినియోగదారుల అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎంపికకు ఎన్నికలను డిసెంబర్ 14 తేదీన నిర్వహించినట్లు తెలిపారు. అలాగే వెస్ట్రన్ డెల్టా పరిధిలో 14 డిస్ట్రిబ్యూటరీ కమి టీలకు డిసెంబర్ 17న ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికలకు పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# 15న మాలల ఛలో గుంటూరు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఎస్సీ వర్గీకరణకి వ్యతిరేకంగా ఈనెల 15 గుంటూరులోని నల్లపాడులో తలపెట్టిన మాలల మహాగ ర్జనకు తరలివచ్చి సభను జయప్రదం చేయవలసినదిగా అంబే ద్కర్ యువజన సంఘం కార్యదర్శి జాలా బాలాజీ కోరారు. రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఈనెల 15న గుంటూరు నల్లపా డులో మాలల మహా గర్జనకు తరలి వెళ్తున్నట్టు వివరించారు.ఈ మహాగర్జనకు జిల్లా వ్యాప్తంగా తరలి రావాలని బాలాజీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు గుంటూరు ప్రకాష్, చిప్పాడ మున్ని తదితరులు పాల్గొన్నారు.

# కళ్ళను కాపాడుకోవటం మన కర్తవ్యం





**పాలకోడేరు మేజర్ న్యూస్:** సర్వేంద్రియానం నయనం ప్రధానం అని పెద్దలు చెప్పారని అందువల్ల కళ్ళను కాపాడుకోవటం మన కర్తవ్యం అని గ్లోబల్ ఫౌండేషన్ యుఎస్ఎ సభ్యులు నడెంపల్లి వెంకట రామరాజు అన్నారు పాలకోడేరు సొసైటీ బ్యాంక్ ఆవరణలో పరమహంస యోగానంద నేత్రాలయం సౌజన్యంతో పాలకోడేరు చత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం బుదవారం నాడు ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంతెన యోగేంద్ర వర్మ. గ్రామ సర్పంచ్ ఇంజేటి మరియమ్మ పాల్గొన్నారు ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు ప్రతి ఒక్కరూ కంటిచూపు కొల్పోకముందే ఇటువంటి శిబిరాలు ద్వారా తమ కళ్ళను పరీక్షలు చేయించుకుని కంటిచూపును కాపాడుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో గాదిరాజు కృష్ణ రాజు (బాబు) మాట్లాడుతు అడాప్ట్ ఏ విలేజ్ ఫౌండేషన్ వారు పాలకోడేరు లో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించడం ఎంతో అభినందనీయం అని అన్నారు దీనిలోని భాగంగా క్యాన్సర్ పేషెంట్ లను అనాలసిస్ చేసి తెలంగాణలో ఉన్న బసవ తారక క్యాన్సర్ ఆసుపత్రికి పంపిస్తామని తెలిపారు పాలకోడేరు గ్రామంలో 336 మందికి కంటిపరిక్షలు నిర్వహించి 127 మందికి కళ్లజోళ్లు ఇచ్చి 25 మందికి కంటి ఆపరేషన్ల నిమిత్తం హేమగిరి ఆసుపత్రికి పంపి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో గాది రాజు వెంకట కృష్ణ రాజు మంతెన ఓం కార్ వర్మ కునాదరాజు అర్జున్ రాజు గొట్టుముక్కల భారతి చత్రియ సేవా సమితి సభ్యులు పాల్గోన్నారు